# నేటి దినపత్రిక సూర్య

గురువారం
15 ఫిబ్రవరి
2024
పేజీలు 8

పల్నాడు జిల్లా


**వైయస్ఆర్ రైతు భరోసా**
ఉజ్జాయింపుగా ఏడాదికి రూ.12.500-లక్ష వరకూ ప్రయోజనం.

**వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ**
ఉజ్జాయింపుగా ఏడాదికి రూ.1లక్ష నుంచి రూ.10 లక్షలు లబ్ధి

**అమ్మ ఒడి**
ఏడాదికి కుటుంబానికి రూ.15000 ప్రయోజనం

**వైయస్ఆర్‌చేయూత**
ప్రతి కుటుంబానికి రూ.75.000

**పెంఛన్ల పెంపు**
ప్రతి కుటుంబానికి ఏటా ప్రయోజనం రూ.36.000 -72.000

**ఫీజు రీయింబర్స్‌మెంట్**
ఉజ్జాయింపుగా రూ.1లక్ష-రూ.1.50.000 ప్రయోజనం (ఫీజు ఎంతైతే అంతాంరూ.20.000)

**పేదలందరికీ ఇళ్లు**
ఉజ్జాయింపుగా రూ.2 లక్షలు - రూ.5లక్షల వరకూ ప్రయోజనం

**వైయస్ఆర్‌ఆసరా**
ఉజ్జాయింపుగా ఏడాదికి రూ.50వేల ప్రయోజనం

**యువత-ఉపాధి**
ఖాళీగా ఉన్న 2.30లక్షల ఉద్యోగాలు భర్తీ, గ్రామ సచివాలయాల్లో 1.60 లక్షల ఉద్యోగాలు

**వైయస్ఆర్ జలయజ్ఞం**
లక్షలాది రైతు కుటుంబాలకు వెలకట్టలేని లబ్ధి

# సమ్మోహన మేనిఫెస్టోతో.. కురుక్షేత్ర యుద్ధంలో దూకుడే

## వైసీపీ సరికొత్త ప్రణాళిక

నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా

- రైతులకు రుణమాఫీ, బీసీలకు కొత్త పథకాలు
- నవరత్నాలకు తోడు మరిన్ని కొత్త పథకాలు
- సంక్షేమం.. అభివృద్ధిపైనే ప్రధాన ఫోకస్
- సమ్మోహన ప్రసంగాలలో ఆకట్టుకునే వైనం
- జిల్లాల వారిగా సిఎం పర్యటనలు
- జిల్లాలో ఇక మార్పులు ఉండవంటోన్న వైసిపి అధిష్టానం
- వెంటనే ప్రచార రంగానికి శ్రీకారం
- ప్రచార సామాగ్రిని సిద్ధం చేయాలని ఆదేశం

ఒక వైపు అసెంబ్లీ అభ్యర్థులను ప్రకటిస్తూనే.. మరో వైపు సమ్మోహన మేనిఫెస్టోతో కురుక్షేత్ర యుద్ధ క్షేత్రంలోకి దిగుతోంది. ఇప్పటి వరకు ఒక ఎత్తు.. ఇక నుంచి మరో ఎత్తు అన్న చందంగా వైసిపి మరింత దూకుడు పెంచుతోంది. ఆది నుంచి అంతం వరకు వ్యూహాత్మక అడుగులు వేయాలని నిర్ణయించుకుంది. ప్రత్యర్థి మొదలు పెట్టకముందు ఐదు అడుగులు ముందుకు వేయాలన్న లక్ష్యంగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పార్టీ సెద్దలను నిద్రపోనివ్వకుండా చేస్తున్నారు. ఇప్పటికే 60 మందిని మార్చిన వైసిపి అధినేత ఇకనుంచి మార్పులు ఉండవని స్పష్టం చేస్తున్నారు. అయితే ముఖ్యమంత్రి చేస్తున్న అభ్యర్థులు మార్పుల విషయంలో 90 శాతం మంది సిటింగులు సానుకూలంగా ఉంటే 10 శాతం మాత్రమే అలక పాన్పు ఎక్కారు. వారిని ఎందుకు మార్చాల్సి వచ్చిందో సమగ్రంగా తెలియజేస్తున్న ముఖ్యమంత్రి జగన్ భౌవిష్యత్తులో మీకు అవకాశం కల్పిస్తామని భరోసా ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మసాంతం లోగా అన్నీ అసెంబ్లీ నియోజకవర్గాలకు అభ్యర్థులును ఖరారు చేయాలన్న భావనతో ముఖ్యమంత్రి జగన్ కృత నిశ్చయంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఈలోగా అన్నీ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**సమ్మోహన ప్రసంగాలతో ప్రజలను ఆకట్టుకునే వైనం :**

గత 4ఏళ్ళ 9 మాసాల పాలనలో చేపట్టిన అనేక పథకాల గురించి ఇప్పటికే గడపగడప కార్యక్రమాల ద్వార ఎమ్మెల్యేల ద్వార తెలియజేసిన నేపథ్యంలో వాటినే మరలా ఆకట్టుకునే ప్రసంగాలు చేసే టీంను ఏర్పాటు చేయనున్నట్లుగా సమాచారం అందుతోంది. కొన్ని పథకాలను సోషల్ మీడియా ద్వార జన బాహుల్యం లోకి విస్తృతంగా తీసుకెళ్ళాని భావిస్తున్న నేపథ్యంలో అనర్గలంగా, ఆకట్టుకునే నైపుణ్యంతో ప్రసంగించే వారితో చెప్పించాలని కూడా భావిస్తున్నారు. ఇలాంటి వారిని ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేసుకోవాలని అధిష్టానం మిగతా 3వ పేజీలో




## పల్నాడులో కదం తొక్కిన వైసీపీ శ్రేణులు



3 లో

- ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ రాకతో పల్నాడులో సందడే సందడి
- అనిల్ కుమార్ యాదవ్‌కు అపూర్వ స్వాగతం
- చిలకలూరిపేటలో మల్లెల రాజేష్‌నాయుడు ఆధ్వర్యంలో పార్టీ భారీ ర్యాలీ
- అడుగడుగునా బ్రహ్మరథం.. ర్యాలీలో వందలాది కార్లు, వేలాదిమంది ప్రజానీకం



## 75 ఏళ్ల చరిత్రను తిరగరాద్దాం

### జగనన్న చెప్పాడు- అనిల్ యాదవ్ మీ ముందుకు వచ్చాడు

- పల్నాటి గడ్డను నమ్ముకున్నా
- నరసరావుపేట బహిరంగ సభలో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్
- జనసంద్రమై నరసరావుపేట



3 లో



## ఏసురత్నం కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటాం: ఆర్తిమల్ల రమేష్



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

పెదకూరపాడు ఆనంద పేట కు చెందిన విశ్రాంత ఆర్టిసి ఉద్యోగి కంచర్ల ఏసురత్నం (73) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు.జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అర్తిమళ్ల రమేష్, మండల నాయకులు వెళ్లి యేసు రక్తం భౌతిక కాయాన్ని దర్శించి నివాళులర్పించారు. తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. యేసు రత్నం కుటుంబానికి అన్ని విధాల తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బెల్లంకొండ రాంగోపాల్రావు, పెదకూరపాడు గ్రామ మాజీ సర్పంచ్ భాష్యం ఆంజనేయులు తెదేపా నాయకులు మద్దినేని సత్యం, మిలట్రీ మౌలాలి , షేక్ అజిముల్లా, మస్తాన్ షరీఫ్ పెదకూరపాడు గ్రామ ఉపసర్పంచ్ జాగర్లమూడి రఘు, మైనారిటీ నాయకులు రఫీ, పెదకూరపాడు గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు భావన రాంబాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు వెల్లలచెరువు సురేష్, %ంఛి% నాయకులు కంచర్ల సుధాకర్, రత్నబాబు, మాజీ ఎంపీటీసీ ముంతాజ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ వ్యక్తిగత కార్యదర్శి గోగులపాటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నిరసనలకు పిలుపునిచ్చిన ఎన్జీవో అధికారులు



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ వేదిక సమితి ఆధ్వర్యంలో వారి డిమాండ్లను ప్రభుత్వం ఆమోదించుటకై నిరసనలకు పిలుపునిచ్చారు. 14వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జరుగు నిరసన కార్యక్రమంలో భాగంగా పిడుగురాళ్ల, మాచవరం, దాచేపల్లి, పరిధిలోని ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి వినతిపత్రం సమర్పించారు. పిఆర్సి బకాయిలు వెంటనే విడుదల చేయాలని, జిపిఎఫ్, ఏపీ జిఎల్ఎఫ్, సరెండర్ లీవుల బిల్లులను విడుదల చేయాలని,ఐఆర్ ను ప్రకటించాలని, కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని, సిపిఎస్ ని రద్దుచేసి, ఓపిఎస్ ను అమలు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలను పెంచాలని, ఈనెల 15, 16న మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపాలని, 17న ర్యాలీ ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని, 20న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించాలని, 27న చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సరస్వతీ శిశుమందిర్‌లో.. వసంతపంచమి అక్షరాభ్యాస కార్యక్రమం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో బుధవారం వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాస మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులకు తాళ్లాయపాలెం శ్రీ శైవక్షేత్ర పీఠాధిపతి పూజ్య శ్రీ శివస్వామి వారి చేతుల మీదుగా అక్షరా భ్యాసం జరిగింది. కందిమల్లాయపల్లె బ్రహ్మంగారిమఠ పీఠాధిప తులశ్రీ వీర శివకుమార స్వామి చిన్నారులను ఆశీర్వదించారు. పాఠశాల అధ్యక్షు లు డా. గుండ్లపల్లి శ్రీధర్, సమితి కార్యదర్శి చలువాది చిన సత్యనా రాయ ణ, పాఠశాల కార్యదర్శ చిరుమామిళ్ళ గోపీకృష్ణ, ప్రధానాచార్యులు మన్న వ ధనలక్ష్మి , పాఠశాల సమితి,ప్రభంధకారిణిసభ్యులు పట్టణ ప్రము ఖులు పాల్గొన్నారు. పూజ్య శ్రీశ్రీశ్రీ శివస్వామి మాట్లాడుతూ...సరస్వతీ శిశు మందిరాలలో క్రమశిక్షణతో పాటు విలువలతో కూడిన విద్య, దేశభక్తి నేర్పుతూ విద్యార్థుల సమగ్ర వికాసానికి తోడ్పడుతున్నారని తెలియజేశారు.

# పలువురు కార్యకర్తలను పరామర్శించిన మాజీ మంత్రి కన్నా





సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ బుధవారం సత్తెనపల్లి నియోజకవర్గ పరిధిలోని పలువురు కార్యకర్తలను పరామర్శించారు. మండల కేంద్రమైన నకరికల్లు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త బత్తిన కృష్ణమూర్తి అనారోగ్య కారణంగా నరసరావుపేటలోని సాయి నిహారిక క్లినిక్ లో చికిత్స చేయించుకుంటున్న విషయం తెలుసుకొని, హాస్పిటల్ కు వెళ్లి వారిని పరామర్శించారు. నకరికల్లు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త డికొండ సామ్రాజ్యం అనారోగ్య కారణంగా నరసరావుపేటలోని మదర్ తెరిస్సా హాస్పిటల్ లో చికిత్స చేయించుకుంటున్న విషయం తెలిసి, హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించారు. సత్తెనపల్లి రూరల్ మండలం అబ్బూరు గ్రామానికి చెందిన కూరపాటి లక్ష్మి అనారోగ్య కారణంగా నరసరావుపేట పట్టణంలోని మదర్ థెరిస్సా హాస్పిటల్ లో చికిత్స చేయించు కుంటున్న విషయం తెలిసి హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించి మెరుగైన వైద్య చికిత్స అందించాలని డాక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరైన ఉద్యోగ, ఉపాధ్యాయులు




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

ఏపీజేఏసీ ఇచ్చిన ఉద్యమ కార్యాచరణ లో భాగంగా నల్ల బ్యాడ్జి లతో ఉద్యోగ, ఉపాధ్యాయులు విధులకు హాజరై నిరసన తెలిపారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీజేఏసీ సత్తెనపల్లి చైర్మన్ పెండెం మణిరావు మాట్లాడుతూ.. ఉద్యోగులు పెట్టుకున్న జీపీఫ్ , ఏపీజీలు , లోన్ వెంటనే మంజూరు చేయాయని, సరెండర్ లీవులు తాలూకా జీతం చెల్లించాలని, ఉద్యోగుల హెల్త్ కార్డ్స్ తో నగదు రహిత వైద్యం జరగాలని, ప్రతినెలా ఒకటవ తారీకున జీతాలు చెల్లించాలని, కాంట్రాక్టు ఉద్యోగుల పెర్మినెంట్ పక్రియ త్వరగా చేయాలని, సిపియస్ విధానాన్ని రద్దు చేసి ఓపియస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి ఏపీ ఎన్జీవోస్ కార్యదర్శి ఎస్.అంబేద్కర్, సంయుక్త కార్యదర్శి ఎస్ శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ ఖాసీం, మెంబెర్ ప్రదీప్ కుమార్,ఈసీ మెంబెర్ వెస్లీ పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల హామీల జీవోను వెంటనే అమలు చేయాలి






పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్

మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ, ఇచ్చిన జీవోలు వెంటనే అమలు చేయాలని కోరుతూ సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో పిడుగురాళ్ల మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ,అనంతరం మున్సిపల్ కమిషనర్ బి యస్ గిరి కుమార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సి.ఐ.టి.యు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల 16 రోజుల సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలకు సంబంధించి జీవోలు వెంటనే విడుదల చేసి, అమలు చేయాలని అదేవిధంగా పెండింగ్లో ఉన్న సబ్బులు ,నూనెలు, యూనిఫామ్, చెప్పులు వెంటనే ఇవ్వాలని, పనిముట్లను రిపేర్ చేయించాలని, పెండింగ్లో వేతనాలు విడుదల చేయాలని అదేవిధంగా ఇంజనీరింగ్ కార్మికులకు నైపుణ్యాన్ని బట్టి వేతనాలు పెంచాలని ,తదితర డిమాండ్లను ఈనెల 20వ తేదీ లోపు జీవోలు ఇచ్చి అమలు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు కె సీతారామయ్య, కుంభ కొండలు, మార్తమా ,పద్మ ,కుంభ వెంకటేశ్వర్లు, కాంద్రగుంట ఎల్లమంద ,కంపా శీను, కంప సాగర్ బాబు, కోడి రెక్క మేరమ్మ, గుంటి నాగేశ్వరరావు, సుజాత, పాలకుర్తి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ గా పాముల సంపూర్ణమ్మ



రెంటచింతల మేజర్ న్యూస్

మండల కేంద్రమైన రెంటచింతల లోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీగా పాముల సంపూర్ణమ్మ బుధవారం ప్రమాణస్వీకారం చేశారు, ఎన్నికల ఒప్పందంలో భాగంగా ఉపాధ్యక్షురాలు గా ఉన్న సంపూర్ణమ్మను ఎంపీపీగా ఎంపీటీసీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఇప్పటివరకు ఎంపీపీగా పనిచేస్తున్న దాసరి చౌడేశ్వరి సెలవు పెట్టడంతో ఎంపీడీవో శంకర్రావు ఈరోజు ప్రమాణ స్వీకారం చేయించారు, ఈ సందర్భంగా సంపూర్ణమ్మ మాట్లాడుతూ నాకు పదవి రావటానికి కృషి చేసిన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పిన్నెల్లి వెంకట రామిరెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు శౌంఠి రెడ్డి నర్సిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ పూజల రామయ్య ,మాజీ జడ్పిటిసి భాస్కర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గొట్టం బ్రహ్మారెడ్డి, జేపీసీ జిల్లా కన్వీనర్ ఉమామహేశ్వర్ రెడ్డి, పేర్ల ముత్తయ్య, మాజీ ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆరవ రోజు కొనసాగుతున్న నిరాహారదీక్ష




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

అంధ్రప్రదేశ్ భూమి హక్కుల యాజమాన్య చట్టం- 2023 ను, రద్దు చేయాలిసిందిగా సత్తెనపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 6 రోజులుగా సత్తెనపల్లి అడ్వకేట్స్ , అడ్వకేట్ క్లర్క్ రిలే నిరాహారదీక్ష ను కొనసాగిస్తున్నారు. బుధవారం ఆరవ రోజు నిరాహారదీక్షను సీనియర్ న్యాయవాది పిన్నమనేని పాములయ్య ప్రారంభించారు. ఈ రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో న్యాయ వాదులు పొత్తూరి హరి మణికంత, గుర్రం పవన్ కుమార్, ఆకుల నాగార్జున,తేజ తదితరులు పాల్గొన్నారు.రిలే నిరాహారదీక్షా శిబిరాన్ని సందర్శి ంచి సంఘీభావం తెలిపిన వారిలో సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మారూరి లింగారెడ్డి, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరిశేటి వేణుగోపాల్, సీనియర్ న్యాయవాదులు చిట్టా విజయ భాస్కర రెడ్డి, కళ్ళం వీరభాస్కర్ రెడ్డి, గంగూరి అజయ్, సూరె వీరయ్య, శివ, బాలకోటయ్య , పి.రవి,జె. విజయ్ కుమార్, ప్లీడరు గుమాస్తాల సంఘం నేత రాజు, రత్నం పాల్గొన్నారు.

# సమ్మోహన మేనిఫెస్టోతో.. కురుక్షేత్ర యుద్ధంలో దూకుడే

(మొదటి పేజీ తరువాయి)

సూచించినట్లుగా సమాచారం.

**జిల్లాల వారీగా సభలు:**

జిల్లాలో సభలు సమావేశాలు నిర్వహించాలని భావిస్తున్నట్లు తెలుసోంది. సభలకు భారీ జనసమీకరణలు చేయాలని కూడా నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.ఎక్కడ కూడా సభలు ఫెయిల్ కాకుండా చూసుకునే భాద్యత జిల్లా అధ్యక్షులకు అప్పజెప్పే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.నేడు గుంటూరు జిల్లాలో పర్యటిస్తున్న ఉమ్మడి గుంటూరు జిల్లా ఎమ్మెల్యేలు, అభ్యర్థులను పిలిచి మాట్లాడే అవకాశాలు ఉన్నాయి.

సంక్షేమం..అభివద్దిపైనే ఫోకస్:

ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమం అభివృద్దిపైన ప్రధాన ఫోకస్ పెట్టాలని భావిస్తున్నారు. ఇప్పటి వరకు 98 శాతం చేసిన వాగ్దానాలను అమలు పరిచామన్న విషయాన్ని కూడా ప్రజలకు వివరించాలని, అదే విధంగా అభివృద్ధి ఏం చేశామో కూడా చెప్పాలను నిర్ణయించారు. ఈ విషయంలంతో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు నిజం కావన్న సత్యాన్ని ప్రజలకు విరించాలని కూడా ఆదేశించినట్లు తెలుసోంది.

**ఫిబ్రవరి మాసాంతంలోగా 175 అభ్యర్థుల ప్రకటన..?**

ఫిబ్రవరి మాసాంతంలోగా 175 అసెంబ్లీ అభ్యర్థుల క్రటనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించనున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే అన్నీ జిల్లాలపై కసరత్తు చేసిన మఖ్యమంత్రి జాబితాను విడుదల చేయాలన్న భావనలో ఉన్నారు. అయితే కొన్ని జనసేన, టిడిపి కలయిక కారణంగా కొన్ని మార్పులు, అదే విధంగా బిజేపి కూడా వారితో జత కడితేమరో వ్యూహన్ని అమలు చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా కొన్ని ఎంపిల సీట్ల విషయంలో కూడా తర్జన భర్జన జరుగతున్నట్లు కూడా సమాచారం అందుతోంది.ఎంపిలకు సంబంధించి ఎమ్మెల్యేల ఇచ్చే లావా దేవీల విషయంలో కూడా కొంత మందికి స్పష్టత రాకపోవడంతో వారిని కూడా ఈ నెల 20వ తేదీలలో మాట్లాడి ఫైనల్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద ప్రతి పక్షాల కంటే ముందుగానే నిర్ధిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్ళాని ముఖ్యమంత్రి నయా స్కెచ్ రూపొందిస్తున్నారు.

**సమ్మోహన మేనిఫెస్టోతో ఇక దూకుడే:**

అందరికీ ఆమోదయోగ్యమైన మేనిఫెస్టోతో వైసిపి మంచి దూకుడజబు మీద ఉంది. మొదటి నుంచి రైతు తుణమాఫీ విషయంలో వైసిపి ఇస్తారని భావిస్తోన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్ అది మేనిఫెస్టోలో చేర్చే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం అందుతోంది.బీసీల జపం చేస్తున్న ముఖ్యమంత్రి అందుకు అనుగునంగా బీసీల కోసం సరికొత్త పథకాలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా నవరత్నాలకు మించి మరో కొత్త పథకాలకు సాంది పలకునున్నట్లు తెలుస్తోంది.అదే విధంగా పేద, మద్య తరగతి మహిళలకోసం ప్రత్యేకంగా మరో పథకం ఇవనున్నట్లు తెలుస్తోంది. ఇవన్నీ ఈ నెల 18న రాప్తాడులో జరిగే సిద్ధం సభలో వెల్లడించనున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా సార్వత్రిక ఎన్నికలు మరో 56 రోజులు మాత్రమే ఉన్నాయి. ఈ తరుణంలో పార్టీలు అనేక వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నాయి.

# పేదల ఆకలి తీరుస్తోన్న ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్




**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** నిరుపేదలకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించే లక్ష్యంతో పట్టణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ సేవలు కొనసాగుతున్నాయి. పట్టణంలో పేదలు పట్టెడన్నం కోసం పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి పేదలకు భోజనం అందిస్తున్నారు. ఎంతోమంది అభాగ్యులు, పేదల ఆకలి తీరుస్తోన్న ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్ పట్టణ ప్రజల నుంచి ప్రశంసలు అందుకుంటున్నాయి. బుధవారం కల్యాణి సెంటర్‌లో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ద్వారా 646 మందికి భోజన సదుపాయం కల్పించారు. అన్న క్యాంటీన్ నిర్వహణలో తెదేపా నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా వచ్చి తమ సేవలను అందిస్తున్నారు. బుధవారం షేక్ కరీమ్, తూబాడు సుభాని, టైలర్ ఖాజావలి షేక్ అన్వర్, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు స్వచ్ఛందంగా సేవలందించారు.

# పల్నాడులో కదం తొక్కిన వైసీపీ శ్రేణులు

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**



చిలకలూరిపేట నియోజకవర్గంలో ఊరూ.. వాడా కదిలింది. వైసీపీ చిలకలూరిపేట సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కదం తొక్కారు. వైయస్సార్‌సీపీ నరసరావుపేట పార్లమెంటు ఇన్‌ఛార్జిగా నియమితులై తొలి సారిగా నరసరావుపేట విచ్చేస్తున్న అనిల్‌కుమార్ యాదవ్ చిలకలూరిపేట ప్రజానీకం జన నీరాజనం పలికింది. అడుగడుగున పార్టీ శ్రేణుల్లో అభిమానం ఉప్పొంగింది. మల్లెల రాజేష్‌గారి ఆధ్వర్యంలో వందలాది కార్లు.. ద్విచక్రవాహనాలలో గ్రామాలు, పట్టణం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా మధ్యాహ్నం బొప్పుడి ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం వద్దకు చేరుకున్నారు. నెల్లూరు నుంచి రోడ్డు మార్గాన విచ్చేసిన అనిల్‌కుమార్ యాదవ్‌కు బొప్పుడి ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం వద్దకు చేరుకోగానే నాయకులు, కార్యకర్తల ఉత్సాహానికి హద్దు లేకుండా పోయింది. జై జగన్... జై మల్లెల రాజేష్.. జై అనిల్ కుమార్ యాదవ్ అన్న నినాదాలతో ఆ ప్రాంతం మారుమ్రోగింది. అనంతరం అనిల్‌కుమార్ యాదవ్, మల్లెల రాజేష్ కాన్వాయ్ పైనుంచి పార్టీ శ్రేణులు ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీగా ముందుకు సాగారు. పురుషోత్తమపట్నం అడ్డరోడ్డు సెంటర్ వద్ద 30 అడుగుల భారీ గజమాలతో పార్టీ నాయకులు, కార్యకర్తలు అనిల్‌కుమార్ యాదవ్‌గారిని స్వాగతించారు. పురుషోత్తమపట్నంలో యాదవ సామాజికవర్గం వారు ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. మల్లెల రాజేష్, అనిల్ కుమార్ యాదవ్ ను ఎద్దుల బండి ఎక్కించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మార్గమధ్యంలో మహిళలు హారతులు పట్టారు. పురుషోత్తమపట్నంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ విగ్రహానికి అనిల్ కుమార్ యాదవ్ మల్లెల రాజేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేవాలయం వద్దకు చేరుకొని పూజలలో పాల్గొన్నారు. అంకమ్మ తల్లి దేవాలయం వద్ద భారీ గజమాలతో అనిల్‌కుమార్ యాదవ్, మల్లెల రాజేష్‌నాయుడుకు పార్టీ నాయకులు కార్యకర్తలు స్వాగతించారు. అనంతరం చిలకలూరిపేట మండలంలోని పోతవరం వద్ద గజమాలతో స్వాగతం లభించగా అక్కడ వైయస్సార్ ,సోమేపల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మద్దిరాల వద్ద చిలకలూరిపేట ఎంపీపీ, జడ్పిటిసి, మూడు మండలాలల పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. యడవల్లి, కట్టుబడివారిపాలెం గ్రామాలలోనూ అనిల్‌కుమార్ యాదవ్ అక్కడి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ స్వాగతం పలికారు. భారీ గజమాలలతో అనిల్ కుమార్ యాదవ్ , మల్లెల రాజేష్ గార్లను స్వాగతించారు. అనంతరం కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామివారి సన్నిధిలో పార్టీ జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి , నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అనిల్ కుమార్ యాదవ్, పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడుగార్లకు వేద పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం త్రికోటేశ్వరుని సన్నిధిలో ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం ర్యాలీగా పెట్లూరివారిపాలెం మీదుగా నరసరావుపేట చేరుకున్నారు. పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలతో ర్యాలీ ఆసాంతం పండుగను తలపించింది.

# చిట్టెమ్మ మృతికి 10వేల రూపాయల ఆర్థిక సహాయం

**చిలకలూరిపేట రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని పసుమర్రు గ్రామం 16వ వార్డుకు చెందిన మైలా చిట్టెమ్మ అనారోగ్యంతో బుధవారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు ఆదేశాల మేరకు వారి అన్నగారైన మల్లెల కోటేశ్వరావు వార్డులోని వారి నివాసానికి వెళ్లి చిట్టెమ్మ పార్థివదేహం వద్ద నివాళులర్పించారు. అనంతరం 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. చిట్టెమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మస్తాన్ వలీ, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా డైరెక్టర్ మైలా రాజేష్, గోపతోటి రంజిత్, మండవ శ్రీనివాసరావు, బొంత రమణయ్య, తులం గోవిందు, పాపారావు, సురేష్, చంటి తదితరులు ఉన్నారు.



# 75 ఏళ్ల చరిత్రను తిరగరాద్దాం







**నరసరావుపేట మేజర్ న్యూస్**

జగనన్న చెప్పాడంటే అనిల్ యాదవ్ చేస్తాడంతే.. సొంత ఊరు వదిలేసా.. సొంత నియోజకవర్గం వదిలేసా.. సొంత జిల్లాను వదిలేసా.. అలనాటి గడ్డపై పోటీకి సిద్ధపడ్డ.. అంటూ మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. వైసిపి నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేసిన తరువాత తొలిసారిగా నరసరావుపేట లో ఏర్పాటు చేసిన స్వాగత బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బీసీల పక్షపాతి అని అన్నారు. గత ఎన్నికల కంటే అధికంగా మూడు ఎంపీ సీట్లను బీసీలకు కేటాయించారని అన్నారు. దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ బీసీలకు ఎంత ప్రాధాన్యతను కలిగించలేదని అన్నారు. గత 75 ఏళ్ల చరిత్రలో ఎప్పుడూ నరసరావుపేట పార్లమెంటు సీటుని ఏ పార్టీ ఇంతవరకు బీసీలకు కేటాయించలేదని అన్నారు. వెనకబడిన వర్గాలు రాజ్యాధికారం దిశగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అడుగులు వేస్తున్నారని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అందరూ ఏకమై వైసీపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు.

**-మాజీ మంత్రి అనిల్ కుమార్‌కు పల్నాడు ప్రజల ఘన స్వాగతం**

నర్సారావుపేట పార్లమెంట్ వైఎస్సార్ సీపీ సమన్వయకర్తగా ఇటీవలే నియమితులైన ఎంఎల్ ఏ అనిల్ కుమార్ కు నర్సారావుపేట ప్రజలు ఘన స్వాగతం పలికారు. వై ఎస్సార్ సీపీ సమన్వయకర్తల నూతన నియామకం తరువాత మొట్ట మొదటిసారిగా నరసరావుపేటకు వచ్చిన ఎంఎల్ఏ అనిల్ కుమార్ కి మద్దతుగా పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం పార్టీ ఏర్పాటు చేసిన భారీ బహిరంగసభలో అనిల్ కుమార్ పాల్గోనున్నారు.

### కేంద్ర ప్రభుత్వ విధానాలకు
# వ్యతిరేకంగా పోరాడుదాం

- ఫిబ్రవరి 16 బందును జయప్రదం చేద్దాం
- రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం




మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యమై పోరాడకపోతే తీవ్ర నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని రౌండ్ టేబుల్ సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో బుధవారం పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రౌండ్టేబుల్ సమావేశం జరిగింది. సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపుమేరకు ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మె జయప్రదం చేయాలని తీర్మానించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వై రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారాల మోపటంలో ప్రపంచ రికార్డు నెలకొల్పిందని అన్నారు. పెట్టుబడుదారులకు కార్పెట్లు పరుస్తూ, పేదలపై భారాలు వేస్తూ పరిపాలన చేస్తుందన్నారు. రైతు సంక్షేమం కోసం వ్యవసాయ అభివృద్ధి కోసం సంస్కరణలు సిఫార్సు చేసిన స్వామినాథన్ కు భారతరత్న ఇచ్చి ఆయన సిఫార్సులు మాత్రం అమలు చేయడం లేదని కేంద్ర ప్రభుత్వ విధానం అట్లా ఉందన్నారు. సి ఐ టియు పల్నాడు జిల్లాసి నాయకులు ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ స్వాతంత్రానంతరం ప్రజల సొమ్ముతో ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థలను నిర్మించుకోవడం జరిగిందన్నారు. అవి భారత దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించడమే కాకుండా ఎంతో మందికి ఉపాధి కల్పిస్తూ భారత దేశ రత్నాలుగా వెలుగొందాయి అన్నారు. వాటిని పెట్టుబడిదారులకు తెగ నమ్ముతూమోడీ ప్రభుత్వం తీవ్ర అవినీతికి పాల్పడుతుందన్నారు .మోడీ విధానాలను వ్యతిరేకిస్తూ కేంద్రకార్మిక సంఘాలు ,సంయుక్త కిసాన్ మోర్చాఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను జయప్రదం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు బాబురావు సిటియు నాయకులు అబ్రహం లింకన్ బీఎస్పీ నాయకులు సైదులు సిఐటియు నాయకులు బండ్ల మహేష్ వై సురేష్ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆలయ వార్షికోత్సవ వేడుకలు



రెంటచింతల, మేజర్‌న్యూస్

మండల కేంద్రమైన రెంటచింతల లోని స్థానిక రుక్మిణి సత్యభామ వేణుగోపాలస్వామి ఆలయంలో బుధవారం వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి, ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి కళ్యాణం, ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణం తిలకించారు, అనంతరం పెద్ద సంఖ్యలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఆలయ కమిటీ చైర్మన్ పి రాంబాబు ఆధ్వర్యంలో ఉత్సవాల ఘనంగా నిర్వహించారు, స్వామివారిని ప్రవీదుల్లో ఊరేగించారు, ఆలయాన్ని విద్యుత్ ప్రాంతాలతో అలంకరించారు.

# జగనన్న ఇళ్ళ రిజిస్ట్రేషన్‌లపై అపోహలు వద్దన్న ముడేల



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్

పేద ప్రజలకు ఇచ్చిన ఇళ్ల స్థలాల విషయంలో వైసీపీ ప్రభుత్వం వివరణ ఇచ్చింది. రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి రుణం పొందే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వం వివరణ ఇచ్చిందని పిడుగురాళ్ల మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ముడేల వెంకటేశ్వర రెడ్డి అన్నారు. దీనికి సంబంధించి డేటా బేస్ లోనూ సమాచారం పదిలంగా ఉంటుందని, రిజిస్ట్రేషన్ చేయించుకుంటే ఎప్పుడంటే అప్పుడు సర్టిఫైడ్ కాపీ పొందే అవకాశం ఉంటుందన్నారు. ఫోర్జరీ, ట్యాం పర్ చేస్తారన్న భయం కూడా ఉండదన్నారు. అవస రాలకు అమ్మాలనుకుంటే ఈ డాక్యుమెంట్ ఉంటే సరిపోతుందన్నారుఎన్నికల సమయంలో ఇచ్చిన వైసీపీ ప్రభుత్వం హామీ ప్రకారం పేద ప్రజల సంక్షేమం కోసం అన్ని విధాలుగా కృషి చేస్తున్నామ న్నారు. నిరుపేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా ఇంటి స్థలంతో పాటు, ఇళ్లు కట్టించి సహకరి స్తామని జగన్ సర్కార్ తెలిపిం దన్నారు. ఇచ్చిన హామీ కన్నా ఎక్కువగా రాష్ట్రంలో 31 లక్షల 19 వేల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చి అందులో 22 లక్షల మందికి ఇళ్లు మంజూరు చేశామని తెలి పారు. ప్రస్తుతం పిడుగురాళ్లలో లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ మే రిజిస్ట్రేషన్ చేస్తుంది కనుక బ్యాంకులు రుణం మంజూరు చేస్తుంద న్నారు. ఆస్తికి సంబంధించిన డాక్యుమెంట్ రిజిస్టర్ అయిఉంటుం ది కనుక డేటాబేస్ ఆ వివరాలను పదిలంగా భద్రప రుస్తుం దన్నారని, ప్రత్యర్థులు చేసే అసత్య ప్రచా రాలను ఎవరూ నమ్మవొద్దని వెంకటేశ్వరరెడ్డి అన్నారు.



### నాగభూషణం కుటుంబాన్ని పరామర్శించిన
# యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల రూరల్, మేజర్ న్యూస్

కొండమోడు పులిచింతల పునరావాస కేంద్రం నందు ఇటీవల మరణించిన కోళ్ళూరు మాజీ సర్పంచ్ మామిడి పాపయ్య కుమారుడు కోళ్ళూరు మాజీ సర్పంచ్ మామిడి నాగభూషణ రావు పెద్దకర్మ కార్యక్రమానికి విచ్చేసిన నియోజకవర్గ ఇంచార్జి యరపతినేని శ్రీనివాసరావు మామిడి నాగభూషణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించటం జరిగింది.

# ఈనాడు విలేకరిపై వైసీపీ నేతల దాడి హేయమైన చర్య: కొమ్మాలపాటి

- అమరావతి మండల మల్లాది ఇసుక రీచ్ వద్ద దాడి ఘటన
- అక్రమ ఇసుక తవ్వకాల ఫొటోలు తీస్తుండగా దాడి చేసిన వైసీపీ నేతలు
- విలేకరులపై దాడులను ఖండించిన మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

అమరావతి ఈనాడు విలేఖరి పై వైసీపీ నాయకులు దాడి చేయటం హేయమైన చర్యని వైకాపా నిరంకుశ పాలనకు నిదర్శనమని పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ తీవ్రస్థాయిలో మండి పడ్డారు. నియోజకవర్గ పరిధిలోని అమరావతి మండలం మల్లాది గ్రామంలో వైకాపా నేతలు ఎన్జీటీ ఆదేశాలు పట్టించుకోకుండా ఇసుక తవ్వకాలు చేస్తుండగా అక్కడికి వెళ్లిన ఈనాడు విలేకరి పరమేశ్వర రావు ఫోటోలు తీస్తుండగా అతని వద్ద నుండి ఫోన్ లాక్కొని తమ వద్ద పెట్టుకుని అతనిపై తీవ్ర స్థాయిలో వైసీపీ నేతలు మూకుమ్మడిగా దాడి చేశారని తెలిపారు. అతన్ని కట్టివేసి నిర్బంధించడానికి ప్రయత్నించగా వారి నుండి తప్పించుకొని అమరావతి లోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స నిమిత్తం చేరినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లి ఈనాడు విలేకరిని పరామర్శించారు. ఈ సందర్భంగా పెదకూరపాడు నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ వైసీపీ నాయకుల దౌర్జన్యాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని విచ్చలవిడిగా ఇసుక అక్రమ మైనింగ్ చేస్తూ ప్రశ్నించిన వారిపై దాడులు చేయటం ఆనవాయితీగా మారిందని, ఇసుక మాఫియాను అడ్డుకోవాల్సిన అధికార యంత్రాంగాన్ని భయపెట్టి తమ చెప్పు చేతల్లో ఉంచుకొని అక్రమ సంపాదనకు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మల్లాది లో జరుగుతున్న అక్రమ ఇసుక త్రవ్వకాలను చిత్రీకరించడానికి వెళ్లిన విలేకరులపై దాడికి తెగబడతారా అని ప్రశ్నించారు. పరమేశ్వర రావు పై వైసీపీ రౌడీ మూకల దాడిని ఖండిస్తున్నాను అన్నారు. అధికారం ఎల్లప్పుడూ ఒక చేతిలో ఉండదని చట్టానికి ఎవరూ అతీతులు కారని దాడికి పాల్పడిన వారిని శిక్షించాలని, దాడి చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### అల్ ఇండియా స్థాయి లో జేఈఈ మెయిన్స్ 2024 రీజల్ట్స్‌లో
# వినుకొండ విశ్వాసాయి జూనియర్ కళాశాల విద్యార్థుల విజయభేరి




వినుకొండ, మేజర్‌న్యూస్

అల్ ఇండియా స్థాయి లో జేఈఈ మెయిన్స్ 2024 రీజల్ట్ లో విను కొండ విశ్వాసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయం సాధించారని ఈ విజయం సాధించడం తమకెంతో గర్వంగా ఉందని కళాశాల డైరెక్టర్ డాక్టర్. యడవల్లి శ్రీనివాస శర్మ, ప్రిన్సిపాల్ శ్రీవల్లీ పావని లు తెలిపారు. ఈ సందర్భంగా కళాలలో జేఈఈ మెయిన్స్ లో మెరిట్ సాధించిన K . విజయ దుర్గ 97%, వి.సీతారామ శర్మ 92%, ఆర్. రాజేంద్ర 89% ,వై అమృత వర్షిణీ 77%,బి లెల్లి సరోన్ 68% విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్స్ అందిచారు. కళాశాల స్థాపించిన నాటి నుండి జేఈఈ మెయిన్స్ లో ర్యాంకులు సాధించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని అందుకు ప్రతి ఫలాలే నేడు తమ కళాశాల విద్యార్థులు జేఈఈ మెయిన్స్ లో రాణించడం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల మ్యాథమెటిక్స్ సీనియర్ ఫ్యాకల్టీ బి రాఘవేంద్ర రావు, ఫిజిక్స్ సీనియర్ ఫ్యాకల్టీ డాక్టర్ కె రామారావు , సీనియర్ ఇంగ్లీష్ ఫ్యాక్టరీ పోకా హనుమంతరావు, మ్యాథమెటిక్స్ అధ్యాపకులు కె ప్రసాద్ శ్రీమతి భారతి, కెమిస్ట్రీ అధ్యాపకులు సుకుమార్ ,అధ్యాపకులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పవన్ పర్యటనకు వస్తున్న ప్రజాదరణ ఓర్చుకోలేక ఆటంకాలు: జనసేన బాలాజీ

రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదు.. జగన్ నియంత పాలనే అమలు

కళ్యాణ్ పై విషం చిమ్మితే చూస్తూ ఊరుకోం.. ఎందాకైనా పోరాడటం

పవన్ కళ్యాణ్ పర్యటనకు అడ్డుకోవటంపై జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో -కన్వీనర్ పెంటేల బాలాజీ ఫైర్

చిలకలూరిపేట మేజర్‌న్యూస్

నానాటికి జనసేన-టీడీపీకి వస్తున్న ప్రజాదరణ చూసి భయపడి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటనలకు అడుగడునా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఆటంకాలు కలిగిస్తుందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో -కన్వీనర్ పెంటేల బాలాజీ విమర్శిం చారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భీమవరం పర్యటన ఉండగా, హెలిప్యాడ్ ఏర్పాటుకు ఆర్ & బీ అధికారులు అనుమతి నిరాకరించడంతో రద్దైన విషయం విదితమే. ఈ విషయంపై బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం ప్రభుత్వ దోరణిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఎక్కడ ఏసభ ఏర్పాటు చేసినా వస్తున్న విశేష స్పందన జగన్ ప్రభుత్వానికి కంటగింపు మారిందని, ఇందుకే ప్రతి సారి పవన్‌కళ్యాణ్‌ను అడ్డుకొనే ప్రయ త్నం చేస్తున్నారని మండి పడ్డారు. రోడ్డు మార్గన కాకుండా హెలి కాప్టర్‌లో వెళ్తున్నా ఇదే ప్రవర్తించటం అప్రజా స్వామికమని, పవన్ పట్ల ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరి స్తుందన్న విషయం సామాన్య ప్రజలకు సైతం అర్ధమైందన్నారు. ఇదే ప్రాంతంలో పలువురి హెలిపాడ్‌లకు అనుమతి ఇచ్చిన ప్రభుత్వం పవన్ కళ్యాణ్ విషయంలో అనుమతి నిరా కరించటం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ మీద అక్కసుతోనే ఇటువంటి అలజడి సృష్టిస్తున్నారని



రాష్ట్రంలో అంబేద్కర్ రాసిన ప్రజాస్వామ్యం అమలు కావ డంలేదని జగన్మోహన్ రెడ్డి నియం తృత్వ పాలన మాత్రమే సాగు తుందని ఇటువంటి వారికి ఏ విధంగా బుద్ధి చెప్పాలో పవన్ కళ్యాణ్‌కి బాగా తెలుసునని పేర్కొన్నారు. అసమర్థపాలన ఎక్కడ బయటపడుతుందో అని పవవ్ కళ్యాణ్ పర్యటనలు అడ్డుకుంటు న్నారని ఆరోపించారు. పవన్ పర్యటనలను అడ్డు కోవడం వైసీపీ దుర్మార్గపు పాలనకు నిదర్శనం అన్నారు. పవన్ కళ్యాణ్ పై విషం చిమ్మితే చూస్తూ ఊరుకోమని ఎంతవరకైనా పోరాడుతామని హెచ్చరించారు.

# పల్నాడులో వైసీపీ ఎంపి అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ పర్యటన దృశ్యాలు











## మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థికి లాప్టాప్ అందజేత



పెదకూరపాడు మేజర్‌న్యూస్

మాగలూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ మాగులూరి భాను ప్రకాష్ సహకారంతో పెదకూరపాడు శ్రీ విద్యా విహార్ హై స్కూల్ మాస్టర్ దాసరి బాబురావు అబ్బాయి ఇంజనీరింగ్ మూడో సంవత్స రం చదువుతున్నటువంటి అనిత్ రాజ్‌కు గ్రామ పెద్దలు బెల్లంకొండ రాంగోపాల్ రావు భాష్యం ఆంజనేయులు చేతుల మీదుగా విద్యా అవసరాల నిమిత్తం లాప్టాప్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాగులూరి ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు వారి అవసరాల నిమిత్తం లాప్టాప్‌లను, విద్యాసామాగ్రిని, పరీక్షలకు సంబంధించిన మెటీరియల్స్ ను అందించడం అభినందనీయమని ఫౌండేషన్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాగులూరి ఫౌండేషన్ ప్రతినిధులు మాగులూరి కృష్ణారావు, కుంచనపల్లి కిరణ్ కొండవీటి ప్రసాద్, వెల్లలచెరువు సురేష్, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కోటేశ్వరావు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



వినుకొండ మేజర్‌న్యూస్

స్థానిక కొత్తపేట గీతాంజలి పాఠశాలలో మాఘ శుద్ధ పంచమి వేడుకలు అనగా(వసంత పంచమి) సరస్వతి అమ్మవారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా స్కూల్ ప్రిన్సిపాల్ టి.కృష్ణవేణి మాట్లాడుతూ వసంత పంచమి రోజున విద్యార్థిని, విద్యార్థులు అమ్మవారిని మనసారా ధ్యానించి అమ్మవారు ప్రసాదించే జ్ఞానాన్ని పొందగలరని,ఈ వసంత పంచమి వేడుకలు మనదేశం అంతట ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ వైల్ కిషోర్,విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చిన్నారులతో సరస్వతిదేవి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు చిన్నారులు సరస్వతి దేవి వేషధారణలతో అందరి చూపులను ఆకర్షించడం జరిగింది. చిన్నారుల వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.

## దామోదరం సంజీవయ్య జయంతి



వినుకొండ మేజర్‌న్యూస్:

పట్టణంలో నరసరావుపేట రోడ్‌లో గల డాక్టర్ బీర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 103వ జయంతి సందర్భంగా మాలమహానాడు అన్నవరపు కమిటీ ఆధ్వర్యంలో మాజీముఖ్యమంత్రి సంజీవయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నియోజకవర్గ ప్రెసిడెంట్ పిడతల దేవదాసు మాట్లా డుతూ దాళితులలో తొలి ముఖ్యమంత్రి అయినా ఘనత డీ సంజీ వయ్య ముఖ్యమంత్రి కే దక్కుతుందని రాజ్యాంగం ఇచ్చిన అవకా శాన్ని దళితులు చదువుకున్న యువకులు రాజకీయ అవగాహనతో రాజకీయాలలోకొచ్చి మంచి నాయకులు కావాలని రాబోయే రోజులలో రాజ్యాధికారం సాధించాలని ఆయన సేవలను కొని ఆడారు. ఈ కార్యక్రమములో నియోజకవర్గ కార్యదర్శి పిడుగు. విజయ్ , చాందు, చరణ్, గోనుగుంట్ల. శ్రీకాంత్, పాల్గొన్నారు.

ఏపీపీఎస్సీ
గ్రూప్-2 ప్రిలిమినరీ

# సందిగ్ధం వదిలితే సంసిద్ధం...!

**పదిమందికి సంక్షేమం చేయడానికి పడే కష్టం ఊరకనే పోదు. ఇప్పుడు మీరు ప్రిపరేషన్ యజ్ఞంలో ఇదే చేస్తున్నారు. ఇపుడు మీరు చేస్తోన్న ప్రిపరేషన్ మీ కొరకే కాదు, మీ కుటుంబం ఉన్నత జీవనం కొరకు మరియు అంతకన్నా మించి సమాజం సంక్షేమం కొరకు కూడా. ఈ రోజున మీరు కళ్ళు కాయలు కాచేలాగ చదువుతున్నారు. అంటే మీ లక్ష్యం ఎంత బలంగా ఉందో చెప్పగలం.**

కాలం చాలా గొప్పది. ఎంత గొప్పదంటే మీరెంత గానో ఎదగడానికి ఒక కాన్వాస్‌ను అది ఏర్పరుస్తుంది. ఈ కాన్వాస్‌పై మీరెంతగా కష్టపడితే అంతగా రాణించ వచ్చు. మీకు అడ్డు చెప్పేవారు ఇక్కడ ఎవరూ ఉండరు. కావలసింది మీలోని అంతర్గత శక్తులను బయటకు తీసి వాడడమే. చాలామంది గొప్పవాళ్ళు చెప్పేదేమంటే కష్టసమయంలోనే అంతర్గత శక్తులు వాటంతటకి అవే బయటపడి మనలను కష్టాల నుండి బయట వేస్తాయి. ఇప్పుడు గ్రూప్స్‌కి ప్రిపేరవుతున్న వారికి కూడా ఇదే జరుగుతుంది. ప్రిపరేషన్‌కి సమయం స్వల్పంగా ఉంది. అయినా పోరాడుతున్నారు. ఇదొకరకంగా కత్తి యుద్ధమే. పద్మవ్యూహం అనే ప్రిలిమినరీ పరీక్షలో ఉన్నాం. ఖచ్చితంగా దీనినుండి బయటపడాలి. పడి తీరాలి. వేరే మార్గం లేదు. మనకున్న ఏకైక మార్గం ప్రిపేర్ కావటమే. ఎంతగా అంటే సబ్జక్టు శక్తులను సమీకరించుకోవటం.

**ప్రయత్నం ముఖ్యం...**

కొన్ని కొన్ని సమయాలలో కొన్ని కొన్ని ప్రత్యేక పరిస్థితులలో కొంత తాత్కాలికంగా టెన్షన్ పడినప్పటికీ మనం అనుకున్న గోల్‌ని రీచ్ కాగలుగుతాము. మనకి అప్పుడప్పుడు ఎస్సై సెలక్షన్స్ జరుగుతుంటాయి. దాని లో రన్నింగ్ ఈవెంట్ ఉంటుంది. శారీరక శక్తులన్నీ కూడగట్టి పరుగెడతాం. చివరలో టార్గెట్ రీచ్ అయ్యే సమీపంలో అతిసమీపంలో కొద్ది దూరంలో కూలి పోతాం. కానీ మీ వీర ప్రయత్నానికి అక్కడి పర్య వేక్షకులు ఒక్కోసారి మీకు చేయూత ఇచ్చి లాక్కొని వెళ్ళిపోవచ్చు. ఇక్కడ మీ ప్రయత్నం ముఖ్యం.

**అందుకనే ప్రిలిమినరీ పరీక్షను మీరు రాసి తీరాలి....**

చాలామంది సామాజిక మాధ్యమాల్లో చెపుతు న్నారు.. ప్రిపరేషన్ చివరినాటికి చాలామంది మిగలరు, చేతులెత్తేస్తారని నా అభిప్రాయం ప్రకారం పరీక్ష రాయండి. ఖచ్చితంగా రాయండి. ప్రిపరేషన్ అనేది చదవడం వల్లే జరగదు. అది ముఖ్యమయినప్పటికీ ప్రిపరేషన్‌ను నిర్దేశించే అనేక అంశాలుంటాయి. గతంలో నేను మీకు ఎక్కడో చెప్పినట్టు ఇప్పుడు మీరు చేసేది ప్రిపరేషన్ అని పేరు పెట్టుకున్నా, మీ ప్రిపరేషన్ అనేది మీకు తెలియకుండా మీరు టెన్త్ క్లాస్ ఇంకా ఏడో తరగతి నుండి కూడా మీరు ప్రిపరేషన్ చేస్తూనే ఉంటారు. అక్కడినుండి జరిగే ప్రిపరేషన్‌లోని అనేక అంశాలు మీకు ఇప్పుడు పోటీ పరీక్షల్లో గెలవడానికి ఉపయోగపడతాయి. ఏడో తరగతి, ఇంటర్, డిగ్రీలలో చదివారు గదా. అందులోని అన్ని సబ్జెక్టుల్లోంచి ఇప్పుడు పోటీ పరీక్షల్లో కొన్ని ప్రశ్నలు ఖచ్చితంగా కనపడతాయి. అప్పుడు మీకు టీచర్ చెప్పినవి ఇప్పుడు ఇక్కడ ఖచ్చితంగా మీరు జవాబులు గుర్తించడానికి ఉపకరిస్తాయి. అందుకనే ప్రిలిమినరీ పరీక్షను మీరు రాయాలి. రాసి తీరాలి. ఆ! ఏం చదవలేదు, పరీక్ష రాయడం ఎందుకు? బస్సు ఛార్జీలు దండగ అనుకునే వారికి నేను చెప్పేది పరీక్ష రాయండి.

**ఇప్పటికీ చాలామంది ఉద్యోగార్థుల్లో గ్రూప్-2 ప్రిలిమినరీ వాయిదా పడదా.....? వాయిదా పడితే బాగుంటుంది... అన్న అభిప్రాయం ఉన్నది. ప్రిపరేషన్‌కు టైం సరిపోలేదన్నది వీరి భావన. ఐతే మీ ప్రిపరేషన్ అనేది మీకు తెలియకుండా మీరు టెన్త్ క్లాస్ ఇంకా... ఏడో తరగతి నుండి కూడా మీరు ప్రిపరేషన్ చేస్తూనే ఉంటారు. అక్కడినుండి జరిగే ప్రిపరేషన్‌లోని అనేక అంశాలు మీకు ఇప్పుడు పోటీ పరీక్షల్లో గెలవడానికి ఉపయోగపడతాయి. అందుకనే ప్రిలిమినరీ పరీక్షను మీరు రాయాలి. .. రాసి తీరాలి. ..... మీరు మీ కష్టం చేయండి. ఫలితం ప్రకృతికి వదిలేయండి. కనీసం ప్రిలిమి నరీని దాటించుకోగలిగితే, మెయిన్స్‌కి చాలా చాలా సమయం ఉంటుంది. గ్రూప్-2 జాబ్ సాధించ వచ్చు..**



**ప్రిలిమ్స్ క్లియర్ చేయండి....**

ఎలాగొలా కష్టపడి ఈ గ్రూప్-2 ప్రిలిమినరీని గట్టెక్కించారంటే మెయిన్స్‌కి చాలా చాలా సమయం ఉంటుంది. కనీసంలో కనీసం మూడు నెలలు పైబడే ఉంటుంది. మూడు నెలలు, నాలుగు సబ్జెక్టులు హాయిగా చదువుకోవచ్చు. అందుకనే నేనంటాను కనీసం ప్రిలిమ్స్ క్లియర్ చేయండి. అందుకొరకు పరీక్ష రాయండి. ఒక ప్రయత్నం చేస్తే తప్పేముంది?

**లక్‌తో పాటు కనపడని కష్టం కూడా దాగి ఉంటుంది....**

ఒక్కోసారి జీవితం చప్పగా సాగుతోంది అనుకొని బాధపడుతుంటాం. కానీ జీవితంలో ఇలాంటి అద్భు తాలు ఉంటాయి. వాటిలో గవర్నమెంట్ కొలువు సాధన కూడా ఒకటి. సర్కారీ కొలువు సాధన కూడా జీవితంలో ఒక ఎచీవ్‌మెంట్ కదా! కొంతమంది అంటుంటారు.. అతను లేదా ఆమె ఎప్పుడు చూసినా కష్టపడుతుంటారు కానీ గోల్‌ని రీచ్ కాలేరు. కానీ ఇతను లేదా ఈమెను చూడండి. అలా పరీక్ష రాశాడు, ఇలా జాబ్ వచ్చింది అని. ఇక్కడ లక్‌తో పాటు అతనిలోని కనపడని కష్టం కూడా దాగి ఉంటుంది. అయితే ఇక్కడ ఈమె లేదా ఇతను ప్రాపర్‌గా చదివారు. పరీక్ష నుండి గట్టెక్కారు. స్థితి కూడా సహకరించింది. కనుక మీరు మీ కష్టం చేయండి. ఫలితం ప్రకృతికి వదిలేయండి.

**మోడల్ పేపర్స్ జాగ్రత్త :**

పరీక్ష పది రోజులు ఉందనంగా చాలామంది చెపుతారు మోడల్ టెస్టులుని పరిష్కరించమని. ఇలా చేయడం వలన మెదడు పదునెక్కుతుంది. పరీక్ష రాసే తీరు తెన్నులు తెలుస్తాయి. కానీ ఈ మోడల్ టెస్టుల్లో కొన్ని తెలియనివి ఉంటాయి. 150కి 150 తెలియా లని లేదు కదా! తెలియని ప్రశ్నలు కనబడినపుడు కంగారు పడవద్దు. ఎందుకంటే ఇప్పుడు మీరు చేసే ఈ మోడల్ టెస్టులకి, జరగబోయే ప్రిలిమినరీ టెస్టు పూర్తిగా భిన్నంగా ఉంటుంది. ఐతే ఎగ్జాం సెంటర్‌లో టైమ్ మేనేజ్ మెంట్ కొరకు, ఓ.ఎమ్.ఆర్. షీట్ బబుల్ చేయడానికి కూడా మీకు ఈలాంటి మోడల్ పరీక్షలు ఉపయోగపడగలవు. అదేపనిగా మోడల్ పరీక్షలు చేయక, ఏవో ఒక మూడు లేదా నాలుగు పరీక్షలు రాసుకోండి. సాధ్యమయినన్ని ఎక్కువ పరీక్షలు పరిష్కరించటానికి బయలుదేరితే కన్‌ఫ్యూజన్ తప్పదు.

**గ్రూప్-2 ప్రిలిమినరీ వాయిదా పడదా?**

ఇప్పటికీ .... ఇప్పటికీ చాలామంది ఉద్యోగార్థుల్లో గ్రూప్-2 ప్రిలిమినరీ వాయిదా పడదా? వాయిదా పడితే బాగుంటుంది అన్న అభిప్రాయం ఉన్నది. ఇంకా 20 రోజులన్నా సమయం ఇస్తే సరిపోతుంది అన్న ఆందోళన పాపం పిల్లల్లో ఉంది. కానీ ఒకసారి వాయిదా పడితే మళ్ళీ జరగడానికి ప్రస్తుత రాజకీయ పరిస్థితులు అనుకూలించకపోవచ్చును. కనీసం ప్రిలిమి నరీని దాటించుకోగలిగితే, మెయిన్స్ జరుగుతుందన్న అభిప్రాయం బలంగా ఉంటుంది. వచ్చే గవర్నమెంట్ ఏదయినా మెయిన్స్ ఖచ్చితంగా పెడతారు. ఒక గ్రూప్-2 జాబ్‌తో బయటపడతాం... పోరాడండి ...పోరాడండి.... పోరాట స్ఫూర్తితో చదవండి. దేవుడు అనుకూలిస్తాడు. దేవుడికి మనం నచ్చాలే కానీ దోసిళ్ళతో గాదు, గంగాళాలతో మనకు విజయాన్ని చేకూరుస్తాడు. చదువుతో పాటు దైవశక్తి అవసరం. ఈ దైవశక్తి మనకు మనోధైర్యాన్ని ఇస్తుంది.

**నోటిఫికేషన్‌లతో జాగర్త :**

ఎలక్షన్ అనేటప్పటికి అది ఏ గవర్నమెంట్ అయినా ఒక్కసారిగ నోటిఫికేషన్‌లను ఉద్యోగార్థులపై డంప్ చేసేస్తుంది. ఎలక్షన్ సీజన్, పరీక్షల సీజన్ రెండూ ఒకేసారి వచ్చేస్తాయి. ఐదేళ్ళలో ఎదురు చూసినవి ఒక్క నెలలో నోటిఫికేషన్‌లు వచ్చేస్తాయి. మనకు కంగారు ప్రారంభం అవుతుంది. ఇన్ని పరీక్షలు ఎలా రాయాలి? సమయం ఇవ్వరు. ప్రస్తుత సందిగ్ధతనే తీసుకుంటే ఒకపక్క గ్రూప్-2 ప్రిలిమినరీ, గ్రూప్-1 ప్రిలిమినరి, డి.వై.ఇ.ఓ. టెట్, డిఎస్సీ ఇలా ఒకేసారి నోటిఫికేషన్‌లు పిల్లలపై దాడి చేసాయి. ఒకరకమయిన గందరగోళ పరిస్థితులు. డిఎస్సీ నోటిఫికేషన్ రాదేమో అని ఉద్యో గార్థులందరూ గ్రూప్-2 మీదపడ్డారు. ప్రిలిమినరీ కొరకు శాయశక్తులు కూడదీసు కుంటు న్నారు. ఇదే సమయంలో టెట్ మరియు డిఎస్సీ నోటి ఫికేషన్స్ ఇచ్చి అత్యంత ఆశ్చర్యపరిచారు. గ్రూప్-2 ప్రిలిమినరీ చివరిదశ ప్రిపరేషన్‌లో ఉన్నవారిలో చాలామంది టెట్, డీఎస్సీలకు కూడా అర్హతలు కలిగి ఉన్నారు. కనుక మరి ఇలా మల్టిపుల్ ప్రిపరేషన్ ఎలా చేయాలి అని తలలు పట్టుకుంటు న్నారు.

**గ్రూప్-2 ప్రిలిమినరీనా.. డిఎస్సీనా..?**

నేను చెబుతాను చూడండి... మీరు ఏ మాత్రం కంగారు పడకుండా ముందు గ్రూప్-2 ప్రిలిమినరీ రాయండి. ముందు ఈ పరీక్షను నీట్‌గా రాయండి. ప్రిలిమినరీ పూర్తయ్యేవరకు మరో ఆలోచన చేయవద్దు. ఆ తర్వాత మీరు ఏదనుకుంటే అది చేద్దాం! ఓకేనా! టెట్, డిఎస్సీలు కూడా రాద్దురు గాని ముందు గ్రూప్-2 ప్రిలిమినరీ రాయండి. ఎట్టి పరిస్థితుల్లో కన్‌ఫ్యూజన్ వద్దు. పరిస్థితులు మీకు అనుగుణంగానే ఖచ్చితంగా అనుకూలిస్తాయి. ఒకదారి మూసుకుపోతే మరోదారి మీ కొరకు తప్పక తెరుచుకుంటుంది.

**మనం ఎదుర్కొనవల సినయుద్ధం జీవితం.... ఇందులో గెలవడానికి యుద్ధం చేయవలసిందే. గాయాలయినప్పటికీ యుద్ధం తప్పదు. ఎప్పు డయితే నీవు యుద్ధంలో గెలుస్తావో అది చరిత్ర.**



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## ఫిబ్రవరి 14 నుంచి గ్రూప్-2 ప్రిలిమినరీ హాల్ టికెట్‌లు... ఫిబ్రవరి 25నే పిలిమినరీ పరీక్ష

**ANDHRA PRADESH PUBLIC SERVICE COMMISSION: VIJAYAWADA**

**WEB NOTE**

**DIRECT RECRUITMENT TO THE POST OF GROUP-II SERVICES.**
**NOTIFICATION NO.11/2023, Dated: 07/12/2023**
**(GENERAL/LIMITED RECRUITMENT)**

It is here by informed that the Screening Test (Objective type) to the Group-II Services recruitment is scheduled to be held on 25.02.2024 FN from 10.30 A.M to 1.00 P.M (General Studies and Mental ability) at 24 district centers. The hall tickets will be hosted on 14/02/2024 in the Commission's website (**https://psc.ap.gov.in**) for downloading. The candidates are hereby advised to download the Hall Tickets well in advance and go through the Guidelines and Instructions thereon. They should also ensure the location of the test centre allocated to him/her in advance, so as to reach the venue on time on the day of examination.

Date : 12/02/2024
Place : Vijayawada

Sd/-
Secretary

# ఎంపీపీగా పాముల సంపూర్ణమ్మ



రెంటచింతల మేజర్‌న్యూస్

మండల కేంద్రమైన రెంటచింతల లోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీగా పావుల సంపూర్ణమ్మ బుధవారం ప్రమాణస్వీకారం చేశారు, ఎన్నికల ఒప్పందంలో భాగంగా ఉపాధ్యక్షు రాలుగా ఉన్న సంపూర్ణమ్మను ఎంపీపీగా ఎంపీటీసీ సభ్యులు ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు, ఇప్పటివరకు ఎంపీపీగా పనిచేస్తున్న దాసరి చౌడేశ్వరి సెలవు పెట్టడంతో ఎంపీడీవో శంకర్రావు ఈరోజు ప్రమాణ స్వీకారం చేయించారు, ఈ సందర్భంగా సంపూర్ణమ్మ మాట్లాడుతూ నాకు పదవి రావటానికి కృషి చేసిన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, వెంకట్రా మిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శౌంతి రెడ్డి నర్సిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ పూజల రామయ్య ,మాజీ జడ్పిటిసి భాస్కర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గొట్టం బ్రహ్మారెడ్డి, జేసీఎస్ జిల్లా కన్వీనర్ ఉమామహేశ్వర్ రెడ్డి, పేర్ల ముత్తయ్య, మాజీ ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలిండియా బేస్‌బాల్‌కి డిఆర్ఎన్ఎస్ విద్యార్థి ఎంపిక

## హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపల్, కమిటీ సభ్యులు

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

పట్టణంలోని డిఆర్ఎన్ఎస్ సివిఎస్ కళాశాల మొదటి సంవత్సర విద్యార్థి డి రాజా ఆల్ ఇండియా బేస్బాల్ పోటీలకు ఎంపిక అయ్యాడని కళాశాల ప్రిన్సిపాల్ డా. బి.సుజాత తెలిపారు. గుంటూరులోని ఆర్ వి ఆర్ అండ్ జెసి కాలేజీలో జరిగిన ఎంపికలలో ఈ విద్యార్థి పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచడం వలన ఆలిండియా పోటీలకు ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ సుజాత తెలిపారు. ఈనెల 22 నుండి అస్సాం రాష్ట్రంలో గ్లోబల్ యూనివర్సిటీలో జరిగే ఆలిండియా పోటీలకు ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయ జట్టులో కళాశాల విద్యార్థి పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో విద్యా సంఘం అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు, సెక్రటరీ మైలవరపు శివానంద్ కుమార్, జాయింట్ సెక్రెటరీ బేతంచర్ల రామకోటేశ్వరరావు, ట్రెజరర్ బచ్చు రామలింగేశ్వర రావు, వైస్ ప్రెసిడెంట్ గంటా జగన్నాథరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ బి సుజాత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్




కందిమళ్ళ సాంబశివరావు, చుండి వెంకన్న రావు , పిడి ప్రవీణ్, తదితరులు అభినందించిన వారిలో ఉన్నారు.

ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు, అపర చాణక్యుడు, పాములపర్తి వెంకట నరసింహారావు, మాజీ ప్రధాని, రైతు నేత చరణ్‌సింగ్, విఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త, భారత హరిత విప్లవ పితామహుడు స్వామినాథన్‌లకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించింది. ఇప్పటికే బిహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్, బీజేపీ కురువృద్ధ నేత ఎల్‌కే ఆద్వానీలకు భారతరత్న ప్రకటించారు. ఒకే ఏడాది ఐదుగురికి దేశ అత్యున్నత పురస్కారం ప్రకటించటం ఇదే ప్రథమం.

# భారత 'రత్నాలు'

### అపర చాణక్యుడు పీవీ నరసింహారావు

భారత రాజకీయాల్లో అరుదైన మేధావి, ఆర్థిక సంస్కరణల ద్వారా దేశ ఆర్థిక, సామాజిక రూపురేఖల్ని మార్చి, అభివృద్ధిని ఎజెండాగా మార్చిన రాజ నీతిజ్ఞుడు, మైనారిటీ ప్రభుత్వమైనప్పటికీ అయిదు సంవత్సరాలు స్థిరంగా దేశానికి నాయకత్వం అందించిన చాణక్యుడు, లుక్ ఈస్ట్ విధానం ద్వారా దేశ విదేశాంగ విధానాన్ని కొత్త పుంతలు తొక్కించిన దౌత్యనీతిజ్ఞుడు అయిన పీవీ నరసింహారావుకు భారత రత్న లభించింది.

పీవీ నరసింహారావు 1921లో జన్మించారు. ఆయన స్వస్థలం ఉమ్మడి కరీంనగర్ జిల్లా వంగర. వరంగల్‌లో ప్రాథమిక, హైస్కూలు ఉన్నత విద్యాభ్యాసం తర్వాత హైదరాబాద్, నాగపూర్, పూణేలలో చదివారు. నిజాం వ్యతిరేక పోరాటంతోపాటు స్వాతంత్రోద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నారు. శాసన సభ్యుడుగా, ఎంపీగా, ముఖ్యమంత్రిగా, కేంద్రంలో విదేశాంగ, మానవ వనరుల మంత్రిగా, హోంమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన తర్వాత.. రాజీవ్‌గాంధీ మరణానంతరం దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ఐదేళ్లపాటు స్థిరంగా దేశాన్ని పాలించిన పీవీ బహుభాషా కోవిదుడు, కవి, రచయిత, పండితుడుగా గుర్తింపు పొందారు.

### సంస్కరణల సారథి

పీవీ పగ్గాలు చేపట్టేనాటికి మన ఆర్థిక వ్యవస్థ తీవ్రం గా దెబ్బతింది. విదేశీ రుణాలు పుట్టడం కష్టతరమైంది. ద్రవ్యలోటు జీడీపీలో 8శాతానికి, విదేశీ అప్పులు జీడీపీ లో 41 శాతానికి చేరుకోవడంతో దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో మునిగి ఉన్నది, దిగుమతులకు చెల్లించడా నికి విదేశీ మారక ద్రవ్య నిల్వలు కేవలం రెండువారాలకు మాత్రమే సరిపోతాయి ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి, సాహసో పేతంగా వాటిని అమలు చేసి దేశంలో నూతన ఆర్థిక సంస్కృతికి ఒరవడి దిద్దిన నేత నరసింహారావు. ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన, ఎంపీ లాడ్స్ పథకం, పార్లమెంటు స్థాయీ సంఘాల వ్యవస్థను ప్రవేశపెట్టడం వంటివి ఇందుకు ఉదాహరణలు. ఆర్థిక సంస్కరణలను అమలు చేసే విషయంలో ఆర్థిక మంత్రిగా రాజకీయ నాయకుడిని కాక ఒక ఆర్థిక వేత్తను నియమించాలని నిర్ణయించుకున్నారు. ఇందుకోసం ఆయన మన్మోహన్‌సింగ్‌ను ఎంపిక చేశారు.

కొన్ని సందర్భాల్లో నిర్ణయాలు తీసుకోకపోవడం కూడా ఒక నిర్ణయమే అన్నది పీవీ నమ్మి ఆచరించిన సిద్ధాంతం.

### విదేశాలతో సంబంధాలు



విదేశాంగ వ్యవహారాల విషయంలో పీవీ కొత్త ఒరవ డిని సృష్టించారు. ఇజ్రాయిల్‌ను గుర్తించడం, చైనాతో సరిహద్దు సంఘర్షణలను నివారించడం వంటి అనేక అంశాలపై ఆయన ఏకాభిప్రాయ సాధనకు ప్రయ త్నించారు. అమెరికాలో ఆరు రోజులు పర్యటించి ఆ దేశంతో సంబంధాల్లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభిం చారు. అణుపరీక్షలపై నిషేధాన్ని అమలు చేసే ఒప్పందం (సీటీబీటీ) పై అమెరికాను చర్చల్లోకి దించి, చివరి వరకు ఆ ఒప్పందంపై సంతకం చేయకుండా కాలక్షేపం చేసిన పీవీ దౌత్యనీతి అమోఘం.

ఇజ్రాయిల్‌తో సంబంధాలు ఏర్పరచుకునే ముందు ఆయన పాలస్తీనా నేత యాసర్ అరాఫత్‌ను 1992 జనవరిలో భారత దేశానికి ఆహ్వానించారు. ఇక్కడ తనకు లభించిన ఘన స్వాగతానికి అరా ఫత్ ఉబ్బి తబ్బిబ్బ య్యారు. వెళుతూ వెళుతూ 'భారత దేశం ఇజ్రాయిల్‌తో సంబంధాలు పెట్టుకుంటే తప్పేమిటి..' అని అరాఫత్‌ప్రశ్నించడంతో.. అందరూ నివ్వెరపోయారు. ఫలితంగా.. 43 ఏళ్లుగా ఇజ్రాయిల్‌తో కొనసాగుతున్న ప్రతిష్టంభన కొద్ది రోజుల్లోనే తొలగి పోయింది. సింగపూర్, జపాన్ వంటి తూర్పు ఆసియా దేశాలతో సంబంధాలను కూడా పీవీయే పునరుద్ద రించారు. పీవీ అవలంబించిన 'లుక్ ఈస్ట్' విధానం మంచి ఫలితాలను ఇచ్చింది. చైనాతో కూడా నరసింహా రావు సంబంధాలు పెంచుకోవాలను కున్నారు. చైనా ప్రధాని లీ పెంగ్ 1991లో భారత్ రాగా, నరసింహారావు 1993లో చైనాకు వెళ్లారు. ఆయన హయాంలోనే భారత్, చైనా సరిహద్దుల్లో ప్రశాంతతకు సంబంధించి ఒప్పందం కుదుర్చుకున్నాయి.

### వాజపేయికి అణు రహస్యం

పీవీ హయాంలో పృథ్వి, అగ్ని క్షిపణి పరీక్షలు జరి గాయి. 1995 డిసెంబర్‌లో అణు పరీక్షలకు కూడా పీవీ రంగం సిద్ధం చేశారు. ఆ విషయాన్ని అమెరికా పసిగట్ట డంతో వాటిని తాత్కాలికంగా వాయిదా వేసి ఆ బాధ్యతను వాజపేయికి అప్పజెప్పారు. పీవీ మరణించిన తర్వాత వాజపేయి ఆయనకు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఈ విషయాన్ని చెప్పారు "అణు పరీక్షల నిజమైన ఘనత పీవీదే. ఆయనే అణు పరీక్షలకు సిద్ధం చేసి.. 'సామాగ్రి తయార్ హై' అని నాకు చెప్పారు.." అని గుర్తుచేసుకున్నారు.

అంతర్జాతీయ వేదికలపై పాకిస్తాన్ ప్రతినిధులు కశ్మీర్ సమస్యను లేవనెత్తకుండా ఉండేందుకు ప్రధాన ప్రతిపక్షమైన భారతీయ జనతా పార్టీని ఉపయోగించు కోవడం పీవీ బుద్ధికుశలతకు నిదర్శనం. 1991లో ఆస్ట్రియాలో యూరోపియన్ పార్లమెంట్ నిర్వహించిన సదస్సుకు బీజేపీ లోక్‌సభా పక్ష నేత ఆద్వానీ, కాంగ్రెస్ నేత మణిశంకర్ అయ్యర్‌ను పంపించారు పీవీ. 1994లో జెనీవాలో ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిషన్ సదస్సుకు అటల్ బిహారీ వాజపేయిని ప్రతినిధిగా పంపారు.

### సాహితీ మూర్తి..

పీవీ రాజకీయనాయకుడైనప్పటికీ ఆయన జీవితంలో సాహిత్యం అంతర్లీనంగా ప్రవహిస్తూ వచ్చింది. పీవీ, ఆయన మిత్రుడు సదాశివరావు కలిసి కాకతీయ అనే పత్రిక నడిపేవారు. విశ్వనాథ సాహిత్యాన్ని చదివి ఆయనపై అభిమానాన్ని పెంచుకున్న పీవీ.. 'వేయిపడగలు' నవలను హిందీలో అనువదించారు. లోపలి మనిషి (ఇన్ సైడర్), గొల్ల రామవ్వ, మంగయ్య అదృష్టం వంటివి పీవీ రచనలు. మరాఠీ నుంచి 'పన్ లక్షత్ కోన్ ఘెటో' నవలను పీవీ 'అబల జీవితం' పేరుతో అనువదించారు.

అనూహ్యంగా రాజీవ్‌గాంధీ హత్యకు గురి కావడం.. సోనియా గాంధీపార్టీ పగ్గాలు చేపట్టడానికి నిరాకరించ డంతో జనంలో కరిష్మా ఉన్న అతిరథ, మహారథుల్లాంటి నేతలను కాదని సొంత బలం లేని పీవీకి పార్టీ పగ్గాలు అందించాలని సోనియా తీసుకున్న నిర్ణయం దేశ చరిత్రనే మార్చేసింది.

పీవీ నరసింహారావు బహు భాషా కోవిదుడు. ఆయనకు 17 భాషలు వచ్చు. తెలుగు, ఉర్దూ, తమిళం, కన్నడం, సంస్కృతం, ఒరియా, మరాఠీ, బెంగాలీ, గుజరాతీ, ఫ్రెంచ్, స్పానిష్, పర్షియన్, జర్మన్, అరబిక్, ఇంగ్లిష్ తదితర భాషలు చక్కగా మాట్లాడేవారు. పీవీ విద్యా శాఖ పేరును హెచ్ఆర్డీ మంత్రిత్వ శాఖగా మార్పించారు. ఆతర్వాత హెచ్ఆర్డీ మంత్రిగా దేశ వ్యాప్తంగా నవోదయ పాఠశాలలకు శ్రీకారం చుట్టారు. పీవీకి జైళ్ల శాఖ అప్పగించగా అక్కడ కూడా సంస్కరణలు చేపట్టి ఓపెన్ జైల్ అనే కాన్సెప్ట్ తీసుకొచ్చారు.

ఏపీ ముఖ్యమంత్రిగా సంస్కరణలు చేశారు. ఈ సంస్కరణలు ఆయనతోనే, ఆయన కుటుంబంతోనే ప్రారంభించారు. అప్పటికే ఆయన 1200 ఎకరాల పెద్ద భూస్వామి. భూసంస్కరణల్లో భాగంగా ఆయనకు, ఆయన కుటుంబానికి అర్హత ఉన్నంతవరకు భూమి ఉంచుకొని, మిగిలిన భూమిని ప్రభుత్వానికి అప్పగించిన టువంటి మహోన్నత వ్యక్తి.

మనం ఇప్పుడు అందరం అనుభవిస్తున్నటువంటి ఆర్థిక స్వేచ్ఛ, పొందినటువంటి ఆర్థిక పరిణతికి ప్రధాన కారణభూతుడు పీవీ నరసింహారావు. భారతదేశం ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కి ప్రపంచంతో పోటీపడే స్థాయికి ఎదిగిందంటే అది ఆయన చలవే.

# వైకాపా కొత్త కుట్రలకు శ్రీకారం: ప్రత్తిపాటి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

సకల హంగులతో ప్రపంచస్థాయి నగరంగా రూపు దిద్దుకుంటున్న ప్రజా రాజధాని అమరావతిని పొట్టన పెట్టుకున్న వైకాపా ప్రభుత్వం ఇప్పుడు కొత్తకుట్రలకు తెరలేపినట్లు కనిపిస్తోందని మాజీ మంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. స్థానిక వైఎస్సార్ కూరగాయల మార్కెట్ ప్రాంతంలో బుధవారం ఆయన బాబుష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర భవిష్యత్ కోసం 33వేల ఎకరాలు భూములు ఇచ్చిన రైతుల త్యాగాల్ని పునాదుల్లో పాతిపెట్టిన జగన్ ప్రభుత్వం హైదరాబాద్‌ను రాజధానిగా కొనసాగించాలంటూ కొత్తపల్లవి అందుకోవటం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. తన బుర్రలోంచి వచ్చే ఆలోచనలతో అద్భుతనగరంగా అమరావతిని తీర్చిదిద్దుతామన్న జగన్ అయిదేళ్లలో ఏం చేశారో, 3 రాజధానుల పేరిట ఎన్ని పిల్లిమొగ్గలు వేశారో ప్రజలందరి కళ్ల ముందే ఉందన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని పిచ్చోడి చేతిలో రాయి లాగా వాడుకుని రాష్ట్రాన్ని అన్నివిధాలా నాశనం చేశారన్నారు. ఇప్పుడు హైదరాబాద్‌ను రాజధానిగా మరో రెండేళ్లు కొసాగించాలంటూ ఉద్యోగాలు రెచ్చగొట్టి ఓట్లు దండుకోవాలనే కుయుక్తులకు పదును పెట్టినట్లు కనిపిస్తోందని ప్రత్తిపాటి మండిపడ్డారు. తెదేపా-జనసేన ప్రభుత్వంలో అమలు చేయనున్న పథకాలను వివరించారు. కూరగాయలు అమ్మే చిరు వ్యాపారుల వద్దకు వెళ్లి అప్యాయంగా ముచ్చటించారు. పూలు, పండ్ల విక్రయదారులతో మాట్లాడి ఆదాయం ఎలా వస్తోందని అడిగారు. దుకాణాల్లో తిరుగుతూ..వ్యాపారులు, ప్రజలతో మాట్లాడారు. వ్యాపారం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. మరింత ప్రయోజనం కలిగేలా తెదేపా, జనసేన ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. వ్యాపారులకు ఎలాంటి ఆపద వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం నిర్వహించిన వ్యాపార వర్గాలతో సమావేశంలో మాట్లాడుతూ కూరగాయల మార్కెట్‌కు స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రమౌళి పేరును తొలగించి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేరు పెట్టారన్నారు. తెదేపా ప్రభుత్వం రాగానే చంద్రమౌళి పేరును పునరుద్ధరించి శాశ్వతంగా ఉండేలా చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. అబద్దాలు, మోసాలు, కుట్రలే బాటగా సాగుతున్న జగన్ ప్రభుత్వాన్ని ప్రజల్లో ఏ ఒక్కరూ ఇప్పుడు నమ్మడానికి సిద్ధంగా లేరన్నారు. కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్, తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల్లో సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల ప్రతిభ



పెదకూరపాడు మేజర్‌న్యూస్:

ఆర్‌ఓసి ఇండియా ఐఐటి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీ పరీక్షల్లో పెద్దకూరపాడు సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబరిచి తమ సత్తా చాటుకొని బహుమతులను గెలుపొందారు. సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వేలంగిని జ్యోతి పోటీ పరీక్షల్లో బహుమతులు పొందిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలు ఎంతో కష్టపడి భవిష్యత్తులో మంచి ఉన్నత స్థితిలోకి రావటానికి పాఠశాల ఎన్నో అవకాశాలు కల్పిస్తుందని, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి మరియు ఉపాధ్యాయుల అమూల్య సూచనలు సలహాలు తమ పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి దోహదపడుతున్నాయని వారి కృషి మరువలేనిదని వారు సంతోషం వ్యక్తపరిచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్. వేలంగిని జ్యోతి, ఉపాధ్యాయులు రమేష్, సతీష్, దేవరాజు, జ్యోతి, సీత, రూప, సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

## విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో పిన్నెల్లి వెంకటరామిరెడ్డి



మాచర్ల, మేజర్‌న్యూస్:

మాచర్ల రూరల్ పరిధిలోని ముత్యాలంపాడు గ్రామంలో శివ స్వామి ఆధ్వర్యంలో శ్రీ మణిదీప, దుర్గామల్లేశ్వర స్వామి వార్ల విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# 2024లో పసుపు జెండా రెపరెపలు ఖాయం: జూలకంటి బ్రహ్మారెడ్డి

### టీడీపీ కండువా కప్పుకున్న వైసీపీ సీనియర్ నేత కేశవరెడ్డి

### మాచర్ల పురవీధుల్లో హోరెత్తిన తెలుగుదేశం,జనసేన బైక్ ర్యాలీ







మాచర్ల టౌన్ మేజర్ న్యూస్

2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీల కూటమి అధికారంలోకి రావడం ఖాయమని తెలుగుదేశం పార్టీ మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక నెహ్రూనగర్ లో నూతన ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసి భారీ బైక్ ర్యాలీకి నియోజకవర్గంలోని అన్నీ గ్రామాల నుంచి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పోటెత్తారు. ముందుగా శ్రీశైలం రోడ్డులోని శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో పార్టీ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మానందరెడ్డి, యెనుముల కేశవరెడ్డి లు ప్రత్యేక పూజలు నిర్వహించి, అక్కడ నుంచి భారీ బైక్ ర్యాలీతో కాన్వాయ్ పురవీధుల్లో కదిలింది. అశేష జనవాహిని నడుమ దాదాపు మూడు గంటలు పాటు ర్యాలీ శ్రీశైలం రోడ్డు నుంచి రింగ్‌రోడ్డు, పార్క్ సెంటర్ మీదుగా నెహ్రూనగర్ లోని పార్టీ కార్యాలయం వరకు సాగింది. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ వేదికగా వైసీపీ సీనియర్ నాయకులు యెనుముల కేశవరెడ్డి ఆ పార్టీని వీడి తెలుగుదేశంలో చేరారు. కేశవరెడ్డికి బ్రహ్మారెడ్డి, యరపతినేని శ్రీనివాసరావు టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అన్నీ వర్గాలు పీడించబడ్డారని ముఖ్యంగా బడుగు బలహీన, అనగారిన వర్గాల వారు అణిచివేతకు గురయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే పిన్నెల్లి దౌర్జన్యాలు, రాజకీయాలు నియోజకవర్గంలో ఇక సాగవని హెచ్చరించారు. అనంతరం సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యరపతినేని మాట్లాడుతూ పిన్నెల్లి అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు మాచర్ల ప్రజలు సిద్ధంగా ఉన్నారని, రాష్ట్రంలో టీడీపీ,జనసేన అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం స్థాయి టీడీపీ,జనసేన ముఖ్యనాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## సహకార వ్యవస్థ బలోపేతంతోనే ప్రజలకు మేలు: ప్రత్తిపాటి



చిలకలూరిపేట, మేజర్ న్యూస్

పాడిపు రక్షణ, అవసరాలకు అక్కరకు రావడంతో సహకార వ్యవస్థను మించింది లేదని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పట్టణం లోని కృష్ణారెడ్డి డొంకలో పల్నాడు కో-ఆపరేటివ్ సొసైటీ నూతన కార్యాలయాన్ని బుధవారం ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు ప్రాంత ఆర్థిక పురోగతిలో ఈ సహకార సొసైటీ కీలక భూమిక పోషించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తే సహకారబ్యాంకులు తిరుగులేని విజయాలు అందుకుంటాయని అనడానిక రాష్ట్రంలో ఎన్నో ఉదాహరణలు ఉన్నాయని ప్రత్తిపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పున్నారు.

## ఓటర్ వెరిఫికేషన్ బూత్‌లపై సమీక్షలో మాజీ ఎమ్మెల్యే యరపతినేని



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్

పిడుగురాళ్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురజాల మాజీ శాసనసభ్యులు యరపతి నేని శ్రీనివాసరావురావు అధ్యక్షతన పిడుగురాళ్ల మండలం కామేపల్లి గ్రామానికి చెందిన నాయ కులకు, క్లస్టర్ ఇన్చార్జీ, యూనిట్ ఇన్చార్జీలు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలకు కుటుంబ సాధికార సారథులు, ఓటర్ వెరిఫికేషన్, బూత్ లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న సమస్యల గురించి, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యల గురించి యరపతి నేని నాయకులకు, కార్యకర్తలకు పలు సూచనలు సూచించారు. ఈసమీక్ష కార్యక్రమంలో కామేపల్లి గ్రామంలోని క్లస్టర్ ఇన్చార్జీ, యూనిట్ ఇన్చార్జీలు, బూత్ కన్వీనర్లు, వివిధ హోదాల్లో ఉన్నటువంటి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.